W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

19-7-2025



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు.

03



## కేసీఆర్‌కు మళ్లీ 100 సీట్లు

### ఖమ్మంలో కేటీఆర్

ఒక్క ఓటు వేసి ప్రజలు ఐదేళ్ల శిక్ష అనుభవిస్తున్నారు. ఇదే నిజాన్ని ఇప్పుడు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు" అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను నిశితంగా విమర్శించారు.

02



## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

### రాష్ట్ర మంత్రి పొంగులేటి

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు.

05




09

# మహిళలకు ఆర్థిక చేయూత

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజే స్తామన్నారు.



రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు.

ఖమ్మం మహా

# ఒక ఓటు తప్పు.. ఐదేళ్లు శిక్ష

## కాంగ్రెస్‌కు ప్రజలు కర్రు కాల్చతారు!... పొంగులేటి కాదు బాంబులేటి!

## రీకాల్ సిస్టం ఉంటే ఈ ప్రభుత్వం బతికేది కాదు

- కేసీఆర్‌కు మళ్లీ 100 సీట్లు
- రేవంత్‌కు ప్రజా తీర్పు సిద్ధమా?
- ఖమ్మంలో కేటీఆర్ ధ్వజం







**ఖమ్మం, మహా:** ఒక్క ఓటు వేసి ప్రజలు ఐదేళ్ల శిక్ష అనుభవిస్తున్నారు. ఇదే నిజాన్ని ఇప్పుడు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు" అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ నేతలపై విరుచుకుపడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను నిశితంగా విమర్శించారు. "శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేశారు. అదేవిధంగా రైతులకు ఎరువులు లేని దుస్థితిని ప్రస్తావిస్తూ %-% "వ్యవసాయ శాఖ మంత్రి ఏమైపోయారు? రైతులు చేలకెళ్లే ఎరువులకోసం రోడ్లపై పడుతున్నారు. కానీ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది" అన్నారు. "బీసీ సబ్ ప్లాన్ పేరు చెప్పి 42 శాతం రిజర్వేషన్లు పెడతామన్నారు – %కానీ నేటివరకు మోసం చేశారు" అంటూ మండిపడ్డారు.

### సిస్టం ఉంటే ఈ ప్రభుత్వం బతికేది కాదు

కేటీఆర్ మరోసారి రేవంత్ రెడ్డి ఇచ్చిన 420 హామీలను ప్రస్తావిస్తూ, "100 రోజుల్లో 6 హామీలు నెరవేర్చుతామన్నారు. కానీ ఒక్క హామీ కూడా అమలు కాలేదు. ఇది ఘనమైన మోసం. ఈ హామీలు నెరవేర్చే వరకు వారిని వదిలిపెట్టేది లేదు" అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రీకాల్ సిస్టమ్ పెట్టలేదంటే.. అలాంటి దుర్మార్గులున్నారని ఆయన ఊహించలేకపోయారని వాపోయారు.

"గుర్రం విలువ తెలవాలంటే గాడిదను చూడాలి. కాంగ్రెస్ అనే గాడిద పాలన చూసి తెలంగాణ రైతులు గుండెలు బాదుకుంటున్నారు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనను ప్రజల ఆరోగ్యానికి హానికరమైన డ్రగ్స్‌తో పోల్చారు. "డ్రగ్స్ ప్రాణాలు హరిస్తే.. రేవంత్ మాటలు ప్రజల భావప్రాణాలను హరిస్తున్నాయి" అంటూ మండిపడ్డారు.

### మదన్‌లాల్ కుటుంబానికి పరామర్శ

కేటీఆర్ ఈ సందర్భంగా దివంగత మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ కుటుంబాన్ని పరామర్శించారు. మదన్‌లాల్ చిత్రపటానికి పూలమాల వేసి, వారి కుటుంబానికి పార్టీ తరపున మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్,సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాల కోటేశ్వరరావు,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ,మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, చంద్రావతి,బీఆర్ఎస్ నాయకులు గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకటరమణ,బొమ్మెర రాంమూర్తి,పగడాల నాగరాజు,బచ్చు విజయ్ కుమార్, కర్నాటి కృష్ణ,సుబ్బారావు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్‌కు మళ్లీ 100 సీట్లు

ఈరోజే ఎన్నికలు జరిగితే కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపడతారు. 100 సీట్లు ఖాయం" అంటూ ఖమ్మం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఉత్సాహాన్నిచ్చారు కేటీఆర్. "2014లో 63 సీట్లు గెలిచిన బీఆర్ఎస్, 2018లో 88కి వెళ్లింది. ఇప్పుడు ప్రజలు మళ్లీ మమ్మల్ని ఆశీర్వదించాల్సిన సమయం వచ్చింది" అన్నారు. తెలంగాణ పునాది కేసీఆర్ వేయగా.. వ్యవసాయం, విద్య, వైద్యం, గిరిజన సంక్షేమం వంటి అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా మారిందన్నారు. "ఇవాళ తెలంగాణ పాటిస్తే, రేపు దేశం అనుసరిస్తుంది" అంటూ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

### పొంగులేటి మీద సెటైర్లు

కేటీఆర్ ఖమ్మం జిల్లాలోని రాజకీయ పరిణామాలను ప్రస్తావిస్తూ, "ముగ్గురు మొనగాళ్లు తిరుగుతున్నారు. వీరిలో ఒకరు పొంగులేటి. ఆయన పేరు ఇప్పుడు బాంబులేటి!" అంటూ సెటైర్లు వేశారు. గతంలో ఈడీ దాడులపై బలమైన ఆధారాలు ఉన్నా.. కేంద్రంలో ఉన్న బీజేపీకి దగ్గరగా ఉన్న కాంగ్రెస్ నాయకుల వల్ల వ్యవహారాలు మూతపడ్డాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. "మీడియా ట్రోలింగ్స్‌లో వేలకోట్ల లావాదేవీలు కనిపించాయి. కానీ ఇప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థలు నిశ్శబ్దంగా ఉన్నాయంటే, పంచ్ పావర్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలి" అంటూ విమర్శించారు.

# జే.వి.ఆర్ సింగరేణి ఉపరితల గనిని సందర్శించిన గౌతమ్



**సత్తుపల్లి, జూలై 18: మహా:** పట్టణ పరిధిలోని కొత్తగూడెం ఏరియా జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గనిని సంస్థ డైరెక్టర్ (పా) గా నూతనంగా నియమితులైన గౌతమ్ పొట్రు (ఐ.ఏ.ఎస్) సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలోమ్ రాజు గౌతమ్ ను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అభి తో కలిసి జే.వి.ఆర్ ఓ.సి సెక్యూరిటీ యాక్టింగ్ జూనియర్ ఇన్స్పెక్టర్ విజయేందర్ డైరెక్టర్ (పా)కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జే.వి.ఆర్, కిష్టారం గనులను సందర్శించిన ఆయన అధికారులకు పలు సూచన ఇచ్చారు. రక్షణతో కూడిన ఉత్పత్తులు సాధించాలని సత్తుపల్లి జలగం వెంగళరావు గనికి ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

## నానో యూరియా వినియోగంతో రైతులకు మేలు



**కూసుమంచి, మహా:** నానో యూరియా వినియోగంతో పంటలు అధిక దిగుబడి వస్తుందని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి రామడుగు వాణి తెలిపారు. కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట గ్రామంలో సునీల్ అనే రైతు పత్తి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం డ్రోన్ తో నానో యూరియా పిచికారి చేస్తుండగా అగ్రికల్చర్ అధికారులు క్షేత్ర ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏవో వాణి మాట్లాడుతూ సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణంగా యూరియాలో నత్రజని వినియోగం సామర్థ్యం 30 నుండి 40% ఉంటుందన్నారు. నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి పుల్లయ్య, పెండ్ర అంజయ్య, బత్తుల కన్నయ్య, సునిల్, కొండయ్య, కూసుమంచి మండల ఏఈవోలు రవీందర్, సాయిరాం, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## సొంతింటి కలను నెరవేర్చనున్న కాంగ్రెస్



**వైరా, మహా:** వైరా నియోజకవర్గ అభివృద్ధిలో మరో అడుగు ముందుకేసింది. మున్సిపాలిటీ పరిధిలోని 01, 04, 12వ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరుగింది. శాసనసభ్యులు మా లోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేసి, దుస్తులు కూడా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, "ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది' అని తెలిపారు.

## కూసుమంచి ఎంపిడివోగా రామచంద్రరావు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల పరిషత్ అధికారి గా రామచంద్రరావును నియమిస్తూ జడ్పీ సీఈవో దీక్షరైనా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ఎంపీడీవో గా పనిచేసిన వేణుగోపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఇక్కడే ఎంపీవో గా పనిచేస్తున్న రామచంద్రరావుకు పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శుక్రవారం ఎంపీడీవో గా రామచంద్రరావు పూర్తి బాధ్యతలు చేపట్టారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

## అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి

## వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

### కామేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీలు చేసిన కలెక్టర్ అనుదీప్



**కామేపల్లి, మహా:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శు క్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలు తనిఖీ చేశారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ ఏం ఏం బాధ్యతలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిట్ లు ఎంత మంది, సిబ్బంది ఎంత మంది ఉంది అడిగి తెలుసుకున్నారు. ఇడిడి క్యాలండర్ గురించి అడిగి అప్ డేట్ చేయక పోవడంతో వెంటనే చేయాలన్నారు. స్టాఫ్ టూర్ ప్రోగ్రామ్స్ ఖచ్చితంగా నమోదు చేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పిదపనే టూర్ ప్రోగ్రామ్స్ లో నమోదుచేసి వెళ్లాలని అన్నారు. ఏఎన్సి రిజిస్టర్ తనిఖీ చేసి, ఎంసిహెచ్ పోర్టల్ లో అప్ డేట్ చేయాలన్నారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో లేబర్ రూమ్, సిబ్బంది అందుబాటులో ఉన్నందున సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసులు చేపట్టాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 13 సబ్ సెంటర్లు, 64 మంది ఆశాలు ఉన్నారని, ఇడిడి ప్రకారం గర్భిణులను ఫాలో అప్ చేయాలన్నారు. ప్రసవాలు కనీసం 30 జరగాలన్నారు. శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. ఎన్ని ఓపి ఎంత మంది వస్తున్నది, డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు ఎన్ని నమోదు అయినవి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందుల జాబితా తయారుచేసి, మందులు స్టాక్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిని డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.





# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కూసుమంచి,మహా:** కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం కావడంతో గ్రామంలోని అన్ని వీధుల్లో డ్రైనేజీలను శుభ్రం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటే వాటిని పరిశీలించి నీటిని తొలగిస్తున్నారు. స్థలం ఓనర్లను పిలిపించి నీటినీ తొలగించాలని సూచించారు. తొలగించికపోతే నోటీసులు ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, అయితగాని నాగేశ్వరరావు, సిబ్బంది రమేష్, గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

# తుమ్మల చొరవతోనే కుంచపర్తికి సీతారామ జలాలు



**వేంసూర్, జూలై 18: మహా:** సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంతో గోదావరి కృష్ణ జలాలను అనుసంధానం చేస్తూ కుంచపర్తి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన నియంత్రకాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ మండల రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోదావరి నీళ్లతో జిల్లా రైతుల కాళ్లు కడుగుతానని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేసిన శబదాన్ని నెరవేర్చుకున్నారని, మంత్రి అకుంఠిత దీక్ష, అమితమైన పట్టుదలతోనే ఈ అభీష్టం నెరవేరిందని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,మండల రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**ముదిగొండ జూలై 18 మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి గ్రామములో పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ముదిగొండ నవతేజ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పార్టీ కార్యకర్తలు ముఖ్యసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకు నాయకులు,కార్యకర్తలు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు.ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్,నాయకులు ఒబినబోయిన అమరయ్య,చెరుకుపల్లి బిక్షం,బంక మల్లయ్య,ఎర్ర వెంకన్న,కోటి అనంతరాములు, తోట ధర్మారావు,పచ్చా సీతారామయ్య,కోడె బాబు,పంది శ్రీనివాస్,బత్తుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాపురం ఎల్‌లో విసిపిసి సమావేశం



**బోనకల్ మహా:** బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో గ్రామస్థాయి బాలల సంరక్షణ కమిటీ సమావేశం ను విసిపిసి కమిటీ కన్వీనర్ గా ఉన్న అంగన్వాడీ టీచర్ విజయ అధ్యక్షతన నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా గ్రామ స్థాయిలో తమ శాఖ నుండి పూర్తి సహకారం అందిస్తామని అదేవిధంగా గ్రామంలో పిల్లలు ఉన్న పేదరిక కుటుంబాలను గుర్తించి వారికి సామాజిక భద్రత సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని ఆ విధంగా గోవిందాపురం ఎల్ గ్రామాన్ని పాలన స్నేహపూర్వక గ్రామంలో తీర్చిదిద్దటంలో అన్ని శాఖల సహకారం తీసుకుంటామని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ ఏ ఆర్ చందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు ఉన్న వారందరూ పిల్లలేనని ఆ పిల్లలకు ఎటువంటి అవాంతరాలు, ఇబ్బందులు జరిగినా తమ యొక్క పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి, జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు అంజలీదేవి, శిరోమణి, గ్రామ దీపిక ముత్తారపు కరుణ. తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆధార్ క్యాంపులకు విశేష స్పందన

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

### కలెక్టర్ కార్యాలయంలో 3772, జిల్లాలోని క్యాంపుల్లో 3,500 ఆధార్ సవరణలు, మార్పులు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 18 (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఆధార్ క్యాంపులకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 9 నుండి జూలై 17, వరకు నిర్వహించిన మెగా ఆధార్ క్యాంపుల్లో మొత్తం 6,159 మంది తమ ఆధార్ నమోదు, సవరణలు వంటి సేవలను పొందారని తెలిపారు. ఇందులో కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన క్యాంప్‌లో అత్యధికంగా 3,772 మంది, భద్రాచలం క్యాంప్‌లో 801 మంది, ఇల్లందులో 714 మంది, మణుగూరులో 525 మంది, దమ్మపేటలో 347 మంది పాల్గొన్నారు. అన్ని క్యాంపులకు కలిపి మొత్తం 3,500 ఫిర్యాదులు స్వీకరించబడి పరిష్కారానికి చర్యలు చేపట్టబడ్డాయన్నారు. ప్రజలు ఇంకా ఆధార్ సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయాలంటే తమ మండలాల్లోని ఆధార్ సేవా కేంద్రాలను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచిస్తున్నారు. ప్రస్తుతం దుమ్ముగూడెం, చర్ల, గుండాల, దమ్మపేట, మణుగూరు, భద్రాచలం, ఇల్లందు, టేకులపల్లి, ముల్కలపల్లి, అన్నపూరెడ్డిపల్లి, అశ్వాపురం పినపాక, కరకగూడెం, కొత్తగూడెం, పాల్వం చ , సుజాత్‌నగర్, చంద్రుగొండ, జూలూరు పాడు, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి వంటి మండలాల్లో ఆధార్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలు పంచాయతీ కార్యాలయాలు, ఎంపిడిఓ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మరియు స్కూల్ ఆధార్ టీంలు ద్వారా లభిస్తున్నాయి. కొన్ని మండలాల్లో త్వరలో ఆధార్ సేవలు ప్రారంబమవుతాయని అధికారులు తెలిపారు. స్కూల్ ఆధార్ టీమ్‌కు సంబంధించి ఏవైనా వివరాలు కావాలంటే జిల్లా మేనేజర్ వంశీ (ఫోన్ నంబర్: 7331115024)ను సంప్రదిం చవచ్చని, ప్రజలకు విజ్ఞప్తి ఏమిటంటే – తమ ఆధార్ తమ హక్కు. అందుచేత అవసరమైన అప్డేట్లు తప్పనిసరిగా చేయించు కోవాలని ఆధార్ సేవలపై ఫిర్యాదులు, సలహాల కోసం యుఐడిఎఐ హెల్ప్‌లైన్ నంబర్ 1947 లేదా ఇ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు ను కలెక్టరేట్‌లో సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు .

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ముదిగొండ జూలై 18 మహా:** మండలంలోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాలను వినియో గించుకోవాలని పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అరుణాదేవి అన్నారు. మండలపరిధిలో పమ్మి,సువర్ణాపురం, మాదాపురం గ్రామాలలో శుక్రవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు ఆరోగ్య నియమాలు పాటించాలన్నారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదన్ రావు,ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, హెల్త్ సూపర్వైజర్ లత,ఏఎన్ఎంలు పి హేమలత, కృష్ణమణి, రత్నకుమారి, పద్మావతి,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్య సహాయకులు ఆలకుంట దేవేందర్,ప్రవీణ్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బ్యాగు బుక్స్ వితరణ



**ముదిగొండ జూలై 18 మహా:** మండల పరిధిలో ప్రాథమిక పాఠశాల పమ్మిలో కందుల రామకృష్ణ సహకారంతో విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్,కాపీ రైటింగ్ బుక్స్,పెన్సిల్స్ మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల రమణయ్య శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరము కూడా ప్రతి విద్యార్థికి రూ 1000 విలువచేసే వస్తువులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ అందజేశారన్నారు. ఈసంవత్సరం కూడా పిల్లలకి అవసరమైన వస్తువులు పాఠశాలకు సహకారం అందించిన రామకృష్ణ,సురేష్ లను ఆయన అభినందించారు. పాఠశాల విద్యార్థులు నమోదు సంఖ్య పెరగటం శుభ పరిణామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులందరం కృషి చేస్తున్నామని,ప్రతి విద్యార్థికి నాలుగు వందల రూపాయలు విలువచేసే స్కూల్ బ్యాగ్, వంద రూపాయలు విలువగల స్టేషనరీ కిట్, కాపీరైటింగ్ బుక్స్ పంపిణీ చేశామన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ మరీదు రాధిక,గ్రామ పెద్దలు ఏలూరి హనుమంతరావు, వడ్డే వెంకటనారాయణ,పంబ రమేష్ పాఠశాల ఉపాధ్యాయులు ఎం షర్మిల,జీవి రమణారెడ్డి, టీ.నాగలక్ష్మి,విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల జేఏసీ జిల్లా కన్వీనర్‌గా మాదాసు



**నేలకొండపల్లి, జులై 18 మహా:** తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ కన్వీనర్ గా నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన మాదాసు శ్రీనివాసరావు ను నియమించారు. శు క్రవారం రాయగూడెం గ్రామానికి చెందిన తీగ రాములు ను రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి నియామకపు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కన్వీనర్ శ్రీనివాసరావు మాట్లాడారు...ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం 250 గజాల స్థలం తో పాటు ఇంటి ని మంజూరు చేయాలని కోరారు. ఆరోగ్యకార్డులను అందించాలని కోరారు. రైలు, బస్సు పాసులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యమకారుడు కు పెన్షన్ ను ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల పై పెండింగ్ లో ఉన్న కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగ రాములు, యం.వెంకటేశ్వరావు, కె. వెంకటనారాయణ, కె.వెంకటరెడ్డి, కాకామాను మల్లిఖార్జున్, జె.కృష్ణ, జీ.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మధిర మార్కెట్ యార్డులో ట్రేడర్స్ సమావేశం

**మధిర, మహా:** మధిర మార్కెట్ యార్డ్ కార్యాలయంలో ఈ రోజు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అధ్యక్షతన కోల్డ్ స్టోరేజ్ యజమానులు, ట్రేడర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రేడింగ్ లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మిర్చి కొనుగోలు చేసిన రైతులకు సకాలంలో చెల్లింపులు జరపాలని, ధర నిర్ణయించిన తర్వాత పెండింగ్‌లు పెట్టకూడదని స్పష్టం చేశారు. రైతులకు న్యాయం జరిగేలా పలు సూచనలు చేశారు.ట్రేడింగ్ లైసెన్సుల విషయంలో ఇబ్బందులున్నాయని, కొంత సమయం కావాలని ట్రేడర్లు కోరడంతో ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు తెలియజేస్తానని, వివరాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మధిర మార్కెట్‌ను రెగ్యులర్ మార్కెట్‌గా మార్చే ప్రతిపాదనను కూడా భట్టి విక్రమార్కకు తెలియజేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ సెక్రటరీలు కె. చంద్రశేఖరరావు, ఇల్లందు గ్రేడ్ 3 సెక్రటరీ నరేష్, కొత్తగూడెం మార్కెట్ సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు, ట్రేడర్లు పాల్గొన్నారు.



## కేటీఆర్ వ్యాఖ్యలపై గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల మండిపాటు



**పాలేరు, మహా:** ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు హెచ్చరించారు. ముఖ్యమంత్రి మీద మాట్లాడే ముందు ఇంగిత జ్ఞానం అవసరమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఖమ్మంకు ఏమి చేశారు? ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏమి జరుగుతోంది అన్న విషయంపై ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన అన్నారు. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఆయన, “మీ నాయకులను గ్రామాలకు పంపండి, ప్రజల అభిప్రాయం తెలుసుకోండి” అని సవాల్ విసిరారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై రాయల మండిపడ్డారు. భాష మార్చుకోకపోతే ఖమ్మం ప్రజలు మళ్లీ బుద్ధి చెప్తారంటూ హెచ్చరించారు.

## కేటీఆర్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



**నేలకొండపల్లి, జూలై 18 మహా:** జిల్లా మంత్రుల పై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యల ను ఉపసంహరించుకోవాలని పాలేరు డివిజన్ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శు క్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లపై కేటీఆర్ అనుచి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటు అన్నారు. కేటీఆర్ అహంకారంతో మాట్లాడటం సరికాదని అన్నారు. జిల్లా తో పాటు, రాష్ట్రం ను అభివృద్ధి వైపు తీసుకెళ్లేందుకు కీలకంగా మారిన మంత్రుల పై నోరుపారేసుకుంటే తగిన మూల్యం చెల్లిస్తామని హెచ్చరించారు. మంత్రులకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే సహించేది లేదని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

## రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

### అన్ని ప్రాంతాల్లో అత్యధిక స్థానాలను గెలిపించుకుందామని పిలుపు

- కొత్తగూడెం నియోజకవర్గంలో నాలుగు మండలాల
- కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశాల నిర్వహణ
- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం



**కొత్తగూడెం, మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.... కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్ గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలు, అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా..ఇలా మన పథకాలన్నింటినీ ప్రజలకు వివరించి చెప్పాలని కోరారు. ఈ సమావేశాల్లో..: తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

### ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.

## పోడుదారులపై దాడులు చేసి అక్రమకేసులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాణిక్యారరాఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడు వివాదంలో ఫారెస్టు అధికారులు పేదలపై దాడులు చేయటమే కాక అక్రమంగా కేసులు బనాయించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆక్షేపించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌కు వ్యకాస నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు వివాదం నడుస్తుందని, ప్లాంటేషన్‌పోడుకు ప్రత్యామ్నాయంగా సగం పోడు భూమి ఇస్తామని ఒప్పందంతో పోడుదారులు ప్లాంటేషన్‌కు ఒప్పుకున్నారని ఎఫ్‌డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు వివరించారు. ఒప్పందాన్ని అమలు చేయకుండా ప్లాంటేషన్‌పై హక్కు కల్పించకుండా పేదలను స్థానిక ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదేశంతో పంట కాలవ మరమ్మత్తులు



**సత్తుపల్లి, జూలై 18: మహా:** పంటకాలం సమీపించడంతో మండల పరిధిలోని కిష్టారం రైతుల వ్యవసాయ పొలాలకు నీరు అందించే పెద్ద చెరువు కాలువను నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశాలతో మరమ్మత్తులు నిర్వహించారు.వర్షాభావ పరిస్థితులలో పంట పొలాలు ఎండకుండా సాగునీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతు పంటలకు విపత్తు కలగకుండా సహకరిస్తున్న ఎమ్మెల్యేకు స్థానిక రైతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నరుకుళ్ళ అప్పారావు, గ్రామ కార్యదర్శి ఎం.వి రమణ, మారోజు నాగేశ్వరరావు, పాలకుర్తి పుల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

## ఎంఈఓ దుగ్గిరాల రమణయ్య



**ముదిగొండ జూలై 18 మహా:** ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ దుగ్గిరాల రమణయ్య అన్నారు మండలపరిధిలో మాదాపురం ప్రాథమిక,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను అయన శుక్రవారం సందర్శించారు.ఈసందర్భంగా పిల్లల తరగతి గదిలో పాఠ్యాంశం బోధిస్తున్న ఉపాధ్యాయుడు బోధనను పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడి పిల్లలకు నాణ్యమైన విద్యను బోధించాలన్నారు.తరగతి గదిలో సెల్ఫోన్లను ఉపయోగించరాదన్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఉత్తమ బోధన అందించే విధంగా ఉపాధ్యాయుల కృషి ఉండాలన్నారు.

## అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు ఇబ్బంది



**ఖమ్మం సిటీ, మహా:** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా "బెస్ట్ అవైలబుల్ స్కూల్స్"లో అడ్మిషన్ పొందిన విద్యార్థులను ఆయా స్కూల్ యాజమాన్యాలు జాయిన్ చేసుకోవడంలో ఆలస్యం చేస్తుండటంపై టిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ల సత్యనారాయణ ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతిపత్రం అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలైనా విద్యార్థులు ఇంట్లోనే ఉండిపోతున్నారు. గత సంవత్సరం ప్రభుత్వం స్కూళ్ల బకాయిలు చెల్లించకపోవడమే దీనికి కారణమని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థుల చదువుకు నష్టం జరుగుతోందని, తక్షణమే స్కూల్ యాజమాన్యాలను, శాఖ అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ వినతిలో టిఎస్ఎస్ఏ నాయకులు సూర్యనారాయణ, అర్జున్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి కేజీబీవీలో బాలికలకు ఆరోగ్య పరీక్షలు



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం గట్టసింగారం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు శుక్రవారం కూసుమంచి మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ విజిట్ చేసి పిల్లలను ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు వస్తున్న నేపథ్యంలో సీజనల్ కు సంబంధించిన వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అజిత కుమారి, స్కూల్ ఏఎన్ఎం సరిత, పి.హెచ్.సి ఏఎన్ఎం సునీత సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ కు బోనాలు సమర్పణ



**ఖమ్మం అర్బన్, మహా:** మల్లెల మడుగు డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ముత్యాలమ్మ అమ్మవారి 16 రోజుల పండుగ సందర్భంగా భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీ వాసులు బోనాలు వండి, మేళతాళాలు, డప్పుల నృత్యాలతో అమ్మవారిని పూజించారు.

# మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే లక్ష్యం

## భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**మహా భద్రాచలం:** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆయన వివరించారు.

ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 865 కోట్లు మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామని మంత్రి చెప్పారు. అంతేకాక, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించినట్లు వివరించారు. భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు మరియు లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు 22 లక్షల 49 వేల 230 రూపాయలు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డి ఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ




**ఖమ్మం అర్బన్, మహా:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా మహాసభలు ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో జరగనున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. మహాసభలలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. శుక్రవారం జిల్లా కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు, పూర్తి కాలపు కార్యకర్తల సంయుక్త సమావేశం రాష్ట్ర సమితి –సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సురేష్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా గ్రామ, మండల మహాసభలను పూర్తి చేసుకుని మధిరలో జిల్లా మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది ప్రతినిధులు హాజరయ్యే మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు –పువ్వాడ నాగేశ్వరరావు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు హాజరుకానున్నట్లు సురేష్ తెలిపారు.

## ప్రముఖులతో కలిసి పోస్టర్ల ఆవిష్కరణ



**ఖమ్మం, మహా:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు తదితర ప్రముఖులతో కలిసి ఆలిండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఓబీసీఎస్ఏ) పోస్టర్లను ఆవిష్కరించారు.స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలతో పాటుగా విద్య,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాలనే డిమాండ్ తో స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఈనెల 19వతేదీన శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలో ధూంధాం జరుగుతుంది.ఈ సందర్భంగా ప్రచురించిన పోస్టర్లను ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి సత్యవతి, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తమ రావులతో కలిసి ఆవిష్కరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు.



**మధిర, మహా:** మధిర మండలం, ఖమ్మంపాడు గ్రామంలో అందిన ఇళ్లు అనర్హులకే ఎందుకు? అనే ప్రశ్నతో గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ముట్టడి చేశారు. గ్రామస్తులు వెల్లడించిన వివరాల ప్రకారం, పేదలు, వృద్ధులు, వికలాంగులు, వంటరి మహిళలు, కూలీ వేతనదారులుఇల్లు అవసరమున్న వారికి కేటాయించకుండా, పొలం ఉన్నవాళ్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ట్రాక్టర్లు ఉన్నవారు, విదేశాల్లో జాబ్ చేసే వారి కుటుంబాలు, ఇప్పటికే ఇళ్లు ఉన్నవాళ్లకు ఇళ్లు మంజూరు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తమైంది. ఆందోళనలో గ్రామ నాయకులు బాజినేని వెంకట నరసయ్య, అంగడాల అమరయ్య, వైకుంఠపు వెంకటేశ్వరరావు, తేజావత్ వజ్రమ్మ, షేక్ మీరాబీ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నిరసన



**ఖమ్మం సిటీ, మహా:** ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరతను తప్పుపడుతూ విద్యార్థులు ఖమ్మం పట్టణంలోని పలు హై స్కూల్స్ వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్ఎస్పీ హై స్కూల్, నయాబజార్ హై స్కూల్, ఇంద్రనగర్ హై స్కూల్ల వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, కొన్నిచోట్ల ఐదో తరగతి వరకూ ఒకే ఒక్క ఉపాధ్యాయుడు బోధన నిర్వహిస్తున్నారని నాయకులు యశ్వంత్, అశోక్, శ్రీను, స్టాలిన్లు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 29 జిల్లాల్లో డీఈఓలు లేరని, 539 మండలాల్లో ఎంఈఓ పోస్టులే కేటాయించలేదని వారు ఆరోపించారు. దాంతోపాటు ప్రతి సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గినందని చెప్పి 2000 పాఠశాలలను మూసేస్తుండటం బాధాకరమని తెలిపారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, రక్షిత నీరు, కంప్యూటర్లు లేవని, మధ్యాహ్నం భోజనం నాణ్యత కూడా తక్కువేనని చెప్పారు. విద్యాశాఖ మంత్రిని కూడా ఇప్పటివరకు నియమించకపోవడం శోచనీయమని విమర్శించారు. ఈ నిరసనలో పి.డి.యస్.యూ నాయకులు వెంకటేష్, ప్రణవ్, అనిల్, రహీమ్, దినేష్, కళ్యాణ్, అరవింద్, రాజేష్ పాల్గొన్నారు.

## మేకలతండాలో ఇందిరమ్మ ఇండ్లకు పట్టాల పంపిణి



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామ పంచాయతీలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇండ్ల పట్టాలను ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తి నాయక్ లు లబ్ధిదారులకు అందజేశారు. పంచాయతీలో 25 మంది పేదలకు పట్టాలను పంపిణీ జరిగింది. ఈసందర్బంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకవచ్చిందన్నారు. మాటకు కట్టుబడి విడుతల వారిగా పేదలకు ఇండ్ల మంజూరు చేస్తూ ప్రభుత్వం ముందడుకు వేస్తుందన్నారు. పదేండ్లు ఏండ్లుగా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వారి కలలు సాకారం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, మాజీ ఎంపీటీసీ బానోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు బానోత్ సంతోష్, గుగులోత్ రవీందర్, భూక్యా శ్రీకాంత్, భూక్య కబీర్, రామ, బాష్కు, భూక్యా కుమార్, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధి పనులు పరిశీలించిన మంత్రి

**మహా భద్రాచలం:** మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు చెక్కులు పంపిణీ చెక్కులు పంపిణీ చేయడానికి భద్రాచలం వచ్చిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భద్రాచలం రామాలయం మాడ వీధుల అభివృద్ధి పనులు పరిశీలించారు. ఇండ్లు తొలిగించిన ప్రదేశంలో తీసుకోవాల్సిన చర్యలు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.మంత్రి వెంట కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఈ ఓ రమాదేవి పాల్గొన్నారు



## మధిర మండలంలో ఎరువుల దుకాణాల తనిఖీ



**మధిర, మహా:** మధిర మండలంలోని మధిర, మడుపల్లి, నిదానపురం, సిద్దినేనిగూడెం గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్లో శుక్రవారం ఏడిఏ విజయ చంద్ర తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్లు, ఇన్వాయిస్‌లను పరిశీలించారు. స్టాక్ బోర్డును ప్రతిరోజూ అప్డేట్ చేయాలని, అన్ని రిజిస్టర్లు సక్రమంగా ఉండాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ ధరలకు విక్రయించాలని హెచ్చరించారు.

## గిరిజన మహిళల ఖ్యాతి ప్రపంచం మొత్తం చాటాలి



**మహా భద్రాచలం:** ఐటీడీఏ ఎం ఎస్ ఎం ఈ గ్రూప్ మహిళలు తయారు చేసిన మిల్లెట్ బిస్కెట్ల ఘనత లండన్ వరకు చేరుకొని ప్రధాని నోట భద్రాచలం పేరు రావడం ఎంతో గొప్ప విషయం అని, మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో నిర్వహించిన ఇందిరమ్మ రేల మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం సందర్భంగా వివిధ మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన మహిళలు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరు కొనుగోలు చేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలని అన్నారు. వారి ఖ్యాతి ప్రపంచ నలు దిశలా చాటాలని కోరారు. అనంతరం వారు తయారు చేసిన సబ్బులు షాంపూలు ఇతర వస్తువులు, మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపు లడ్లు మహిళలు మంత్రివర్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ మహిళలు వెంకటలక్ష్మి, సమ్మక్క, లలిత, సున్నం ఈశ్వరి,సున్నం స్వాతి,వసుంధర, జగ్గా కుమారి, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ కార్పొరేట్ 'హెచ్ఓడి' రాజేంద్రప్రసాద్ కు శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 18 (మహా):** సింగరేణి కొత్తగూడెం కార్పొరేటు సివిల్ విభాగానికి నూతనంగా హెచ్ ఓ డి (ఎస్ ఇ)గా బాధ్యతలు చేపట్టిన పి రాజేంద్రప్రసాద్ కు గురువారం నాడు సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ సివిల్ ఎస్ ఈ రాజేంద్ర ప్రసాద్ తో మాట్లాడుతూ, కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎంప్లాయిస్ యూనియన్ కోశాధికారి వై వెంకటేశ్వరరావు సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ ఉపాధ్యక్షులు గూగుల్ సక్రం , సహాయ కార్యదర్శి మాతంగి రాజేష్ నాయకులు గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

## మంటలలో టాటాఏసీ వాహనం దగ్ధం



**నేలకొండపల్లి, జులై 18 మహా :** వాహనం ఇంజన్ హిట్ ఎక్కటంతో షార్ట్ షూర్కుట్ జరిగి వాహనం దగ్ధమైంది...డ్రైవర్ తృటిలో తప్పించుకున్నాడు... స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి టోలే గేట్ వద్ద టాటా మ్యాజిక్ వాహనం ప్రమాదవశాత్తు దగ్ధమైంది. హైద్రాబాద్ కు చెందిన వాహనం ను డ్రైవర్ ఆజాద్ శుక్రవారం ఖమ్మం నుంచి వయా కోదాడ మీదుగా హైద్రాబాద్ కు వెళ్లేందుకు నేలకొండపల్లి నుంచి వెళ్తున్నారు. టోల్ గేట్ వద్ద కు రాగానే.. వాహనం ఓవర్ హిట్ ఎక్కటంతో వైర్లు షార్టు షర్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటల వ్యాపించటంతో డ్రైవర్ వాహనం ను పక్కకు నిలిపి దూకటంతో.. డ్రైవర్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

# సంక్షేమ పథకాలలో రాజకీయ హస్తం

### ఇందిరమ్మ గ్రామ కమిటీలే ఇళ్ల ఎంపిక... ప్రేక్షక పాత్ర వహించిన అధికారులు

### ప్రజాధనాన్ని ధ్వంసం చేసిన పట్టించుకోని అధికారులు

- గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన
- సంక్షేమ పథకాల అమలు గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దివ్వెల వీరయ్య



**ఎర్రుపాలెం, జులై 18, మహా :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశారని నిరుపేదలైన అర్హులకు మొండి చేయి చూపి అర్హత లేని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారని సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమ%శీ% నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకులు చెప్పిన వ్యక్తులనే ఎంపిక చేశారని అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహించారని నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్త పరిచారు.రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకి వెళ్లి అధికారులు విచారణ చేయకుండానే గ్రామాల లో ఉన్న అధికార పార్టీ నాయకులు చెప్పిన సమాచారం మేరకే మంజూరు చేయటం, క్యాన్సిల్ చేయటం జరుగుతుందని అర్హులకు అన్యాయం జరుగుతుందని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి కావస్తున్న ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.ప్రభుత్వం మంజూరు చేసే సంక్షేమ పథకాలలో అధికార పార్టీ నాయకుల జోక్యం పెరిగిందని సంక్షేమ పథకాల అమలు గ్రామ సభల ద్వారానే లబ్ధిదారు లను ఎంపిక చేసే ప్రక్రియ ను అధికారులు చేపట్టాలని డిమాండ్ చేశారు. భీమవరం గ్రామంలో అరాచక శక్తులు ప్రజాధనాన్ని ధ్వంసం చేసినా నేటికీ అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రజా ధనంతో నిర్మించుకున్న ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. డబ్బుందన్న దర్పంతో అరాచకాలు సృష్టించి ప్రభుత్వ ఆస్తుల ను నష్ట పరిచినా అధికారులకు చీమకుట్టినట్లయినా లేదని పట్టించుకునే పరిస్థితిలో లేరని ఆగ్రహాన్ని ప్రదర్శించారు. గ్రామంలో ప్రజలే అధికారులను నిలదీసే పరిస్థితి తెచ్చుకోవద్దని ఈ విషయంపై గ్రామంలో గ్రామ సభ నిర్వహించి ప్రజల ముందు తప్పు చేసిన వ్యక్తిపై అధికారులు చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్థానిక గ్రామ కార్యాలయం ముందు నిరసన చేసి గ్రామ కార్యదర్శికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నల్లబోతు హనుమంతరావు, ఎర్రమల వెంకటనారాయణరెడ్డి, దివ్వెల వీరాంజనేయులు, గొల్లపూడి నారాయణ, పోతేటి వెంకటనారాయణరెడ్డి, మందరపు భాస్కరరావు, నల్లపరెడ్డి సీతారెడ్డి, వెంకటరెడ్డి,షేక్ జానీ పాల్గొన్నారు.

## యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**ఖమ్మం అర్బన్, మహా:** సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయంలో ఉన్న మహిళను కాపాడినట్లు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్. కిరణ్ కుమార్ తెలిపారు. మెడ వెనుక భాగంలో ఏర్పడిన అరుదైన ట్యూమర్ ను మైక్రో సర్జరీ ద్వారా తొలగించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అరుణ తూడి అనే 44 సంవత్సరాలు మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు , రెండు కాళ్ళ నొప్పి, చేతులలో పట్టు కోల్పోవ టం, తలనొప్పి, వాంతులు, ఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎం ఆర్ ఐ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని, ట్యూబ్ ఆకారంలో ఉన్న కనితి ని గుర్తించడం జరిగిందన్నారు. ఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని ,ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తు,ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి పెంచుతుందని,దీన్ని "శ్వానోమా"గా నిర్ధారించటం జరిగిందన్నారు. వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సలో భాగంగా మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి, అంతర్గత కరోటిడ్ ఆర్జరీని ట్యూమర్ నుండి వేరు చేయడం జరిగిందని వివరించారు.

FOLLOW: @ANNTELUGU
19-7-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కేంద్రం అలసత్వం .. 13 లక్షల ఎరువుల లోటు

## 23.75 లక్షల అవసరానికి కేవలం 9.93 లక్షలు

## యూరియాలో 50%కిపైగా తగ్గిన సరఫరా

### మీడియా సమావేశంలో గణంకాలు వెల్లడించిన మంత్రి

**ఖమ్మం, మహా:** కేంద్ర ప్రభుత్వం అలసత్వం వలన రాష్ట్రానికి 13 లక్షల టన్నుల ఎరువుల లోటు ఏర్పడిందని..ఇందులో భాగంగా యూరియా సరఫరా యాభై శాతం తగ్గిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణలో వానాకాలం సాగు ఊపందుకుంటున్న కీలక సమయంలో రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రంగా కలవరపెడుతున్న అంశం%ఔ% ఎరువుల కొరత. వానలు మొదలయ్యాయి, విత్తనాలు సిద్ధం, నీటి వనరులు అందుబాటులో ఉన్నాయి%ఔ% కానీ అత్యవసరమైన ఎరువులు మాత్రం నిల్వల్లో లేవు. ఒకవైపు కేంద్రం సరఫరా తగ్గించగా రైతులు మానసికంగా తీవ్ర ఆందోళన చెందుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా గణాంకాలతో మీడియా ముందుకు వచ్చి కేంద్రం తీరును బహిరంగంగా ఎత్తిచూపారు. ఒకపక్క విద్యుత్ రంగానికి గృహ జ్యోతి పథకం ద్వారా వేల కోట్లు ఖర్చు చేస్తూ ప్రజల గృహాల్లో వెలుగులు



నింపుతున్న ప్రభుత్వం, వ్యవసాయ రంగంలో మాత్రం ఎరువులపై ఎదురవుతున్న ప్రతిఘటనను అధిగమించలేకపోతున్న స్థితి ఉంది. కేంద్రం ఏకంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల లోటు ఉంచిన తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో తక్షణమే కేంద్రం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ సాగు తడిసి మోపెడు అవుతుందన్నది రైతుల్లో చర్చగా మారింది. వానాకాలం 2025 సాగు ప్రారంభమైందీ, రైతుల ఆశలు పండనిపించే కాలమిదీ. కానీ ఈసారి వానల కన్నా ముందే రైతులను గడగడలాడిస్తున్నది ఎరువుల కొరత. తాజాగా కేంద్ర వ్యవసాయ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్ నుంచి జూలై మధ్య రాష్ట్రానికి అవసరమైన 23.75 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులలో కేవలం 9.93 లక్షల టన్నులకే సరఫరా జరిగిందన్నది స్పష్టమవుతోంది. దాదాపు 13 లక్షల టన్నుల లోటు తలెత్తడంతో, మండలాలవరకూ ఎరువుల కొరత తీవ్రంగా బలపడింది. ఖమ్మం, నల్లగొండ, నిజామాబాద్, వరంగల్ ప్రాంతాల్లో రైతులు డీలర్ల ఎదుట బారులు తీరుతున్నారు. ఏప్రిల్, మే, జూన్ నెలల్లో అవసరమైన యూరియా సరఫరాలో కేంద్రం తీరుతో రెండున్నర లక్షల టన్నుల లోటు తలెత్తిందని వెల్లడించారు. ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి సంప్రదించి, అత్యవసరంగా 2.14 లక్షల టన్నుల యూరియా అదనంగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.

# వైరా బీఆర్ఎస్ పగ్గాలు మదన్‌లాల్ సతీమణికి ఇవ్వాలి

## కేటీఆర్‌కు వివరించిన మైనార్టీ సెల్ నేత గౌసుద్దీన్

**కారేపల్లి, మహా:** వైరా నియోజవర్గ బీఆర్ఎస్ పగ్గాలను దివంగత వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల కు ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆ పార్టీ శ్రేణులు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం మదన్‌లాల్ ఇంటికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన కేటీఆర్‌ను బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ కోరారు. కేటీఆర్‌కు వైరా లో పార్టీ పరిస్థితిని వివరించినట్లు గౌసుద్దీన్ తెలిపారు. బీఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ కొంతమంది మదన్ లాల్ కు వ్యతిరేకంగా పనిచేసి ఓడిరచారని తెలిపారు. దివంగత నేత బానోత్ మదన్‌లాల్ పార్టీ కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు



కష్టపడ్జారని, కార్యకర్తలను కాపాడుకోవటానికి వారి వెంటే ఉన్నారని వివరించినట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ శక్తివంతంగా ఉండాలంటే మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల కు నియోజకవర్గ బాధ్యతలను అప్పజెప్పాలని ఆయన కోరినట్లు గౌసుద్దీన్ తెలిపారు.

# రేగా కాంతారావు పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**టేగులపల్లి - మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు మాతృమూర్తి స్వర్గస్థులైన సందర్భంగా వారి స్వగృహంలో కరకగూడెం బట్టు సమత్ పల్లి గ్రామంలో బిఆర్ఎస్



రాష్ట్ర నాయకులు సంజీవ్ నాయక్ మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల్ రాజేంద్ర ఆధ్వర్యంలో ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్ ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబి టేకులపల్లి ఉపాధ్యక్షులు, చీమల సత్యనారాయణ రావు, ఘాజి బజార్ సత్యనారాయణ వసంత్ ,లలిత్ ,ఉపేందర్ చిన్నారి ,రఫీ ,యాకయ్య, మౌనిక, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# పోడుదారులపై దాడులు చేసి అక్రమకేసులు

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం మాణిక్యారరావ్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడు వివాదంలో ఫారెస్టు అధికారులు పేదలపై దాడులు చేయటమే కాక అక్రమంగా కేసులు బనాయించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం



ఆక్షేపించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌కు వ్యకాస నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు వివాదం నడుస్తుందని, ప్లాంటేషన్‌పోడుకు ప్రత్యామ్నాయంగా సగం పోడు భూమి ఇస్తామని ఒప్పందంతో పోడుదారులు ప్లాంటేషన్‌కు ఒప్పుకున్నారని ఎఫ్‌డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు వివరించారు. ఒప్పందాన్ని అమలు చేయకుండా ప్లాంటేషన్‌పై హక్కు కల్పించకుండా పేదలను స్థానిక ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. గురువారం చర్చలకు పిలిచి పోడుదారులను రెచ్చగొట్టి వివాదాన్ని తెరలేపారన్నారు. చర్చలకు వెళ్ళిన ఘర్షణను ఆపిన నాయకులపైన కేసులు పెట్టటం ఎంతవరకు సబబు అని అన్నారు. ప్లాంటేషన్ పోడు వివాదం జఠిలం కాకుండా చూడాలని పోడుదారుల న్యాయమైన డిమాండ్‌ను అమలు చేసి అక్రమంగా పోడుదారులు, నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, నాయకులు కే.నరేంద్ర, భూక్యా శ్రీనివాస్, ఎఫ్ఆర్సీ కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రామారావు పాల్గొన్నారు.

# భారీ ఎన్కౌంటర్

**మహా భద్రాచలం:** చతిస్గడ్ నారాయణపూర్ జిల్లా, అబూజ్ మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుండి ఏ కే 47,ఎస్ ఎల్ ఆర్ ఆయుధాలను బలగాలు స్వాదీనం చేసుకున్నారు. ఇంకా ఎదురు కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా మృతులలో మావోయిస్టు అగ్ర నేత ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. కానీ ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధ్రువీకరించలేదు.



## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా

# ప్రభుత్వ చేయూత

**వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల**

**అన్ని పథకాలు మహిళల పేరునే.. ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే..**




**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు. రాష్ట్రంలో 22 వేల 5 వందల కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, అర్హులకు ముందుగా మొదటి విడతలో అందజేస్తామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మొదటి విడతలో వచ్చినట్లు, గుడిసెల్లో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇచ్చి అందజేస్తామన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, లోన్లు, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాన్ని ఆపే ప్రసక్తే లేదని, ఈ కార్యక్రమాలు నిరంతర ప్రక్రియ అని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. నగర పరిధిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలం తో వెలుగుమట్ల అర్బన్ పార్క్ జిల్లాకు ఒక మంచి ఆస్తి అని అన్నారు. భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చేసి, ప్రజలు ఒక గంట పార్క్ కు వచ్చి, వాకింగ్ చేస్తే, అన్ని బాధలు మర్చిపోయి, ఆహ్లాదంగా గడిపేలా చర్యలు చేపడతామన్నారు. ఫెన్సింగ్ చేసి, జంతువుల తెచ్చి, పిల్లల ఆట వస్తువుల ఏర్పాటు, ఒకదాని వెంట ఒకటి అన్ని సౌకర్యాలు కల్పించి భవిష్యత్తులో బ్రహ్మ%శీ%డమైన పార్క్ గా, హైదరాబాద్ లోని నెహ్రూ జులాజికల్ పార్క్ కు ప్రజలు వచ్చినట్లు, అర్బన్ పార్క్ ను తీర్చిదిద్దుతామన్నారు. ఖిల్లా రోప్ వే పనులు చేపట్టి, టూరిజం, మునిసిపల్ శాఖల సహకారంతో అభివృద్ధి చేస్తామని, ఖమ్మం ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించేలా పరిస్థితులు సృష్టిస్తామని అన్నారు. ఖమ్మం పచ్చగా, పరిశుభ్రంగా, ఆనందంగా ఉండేలా అన్ని చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలో 9 వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉండి, రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉన్నామని, ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 2700 ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు. ప్రమాద భీమా, లోన్ భీమా, జిల్లాలో 20 వేల కొత్త రేషన్ కార్డులు, 60 వేల కొత్త సభ్యుల చేర్పు, ఒక్కో సభ్యునికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 3వేల నూతన రేషన్ కార్డుల జారీ జరిగిందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రఘునాథపాలెం మండలానికి సంబంధించి 934 సంఘాలలోని 9340 మంది సభ్యులకు 1.18 కోట్లు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 2958 సంఘాలలోని 29580 మంది సభ్యులకు 2.81 కోట్లు, ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 3.99 కోట్ల వడ్డీ లేని రుణాలు, మరణించిన 15 మంది సభ్యులకు రూ. 11.76 లక్షలు లోన్ భీమా మంజూరు చేసి, సంబంధిత సంఘాలకు చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..

## పొగాకు నష్టాలు అప్పుల భారం



**పెనుబల్లి, మహా:** పెనుబల్లి మండలం పార్థసారథిపురం గ్రామ శివారులో ఓ రైతు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజులుగా కనిపించకుండా పోయిన రైతు మృతదేహాన్ని గ్రామస్థులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషాదం బయటపడింది. స్థానిక పార్థసారధిపురానికి చెందిన వీరస్వామి అనే రైతు తన పోడు భూమిలో పొగాకు సాగు చేస్తూ జీవనోపాధిని సాగిస్తున్నాడు. కానీ గత ఏడాది పొగాకు పంట తీవ్రంగా నష్టాలు ఇవ్వడంతో అతడు అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. అప్పుల ఒత్తిడి మానసికంగా అతడిని అల్లాడించింది. దీంతో ఇంట్లో భార్యభర్తల మధ్య తరచూ వివాదాలు జరుగుతుండటంతో కుటుంబ వాతావరణం దిగజారింది. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం “పొలానికి వెళ్తున్నాను” అంటూ బయటికి వెళ్లిన వీరస్వామి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించగా ఆచూకీ దొరకలేదు. శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని అటవీ ప్రాంతానికి తోటకూలీలు వెళ్లిన సందర్భంగా చెట్టు కొమ్మకు ఉరివేసుకొని కుళ్లిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న పెనుబల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.వీరస్వామి మృతి వ్యవసాయంలో నష్టాలే కాకుండా అప్పుల ఒత్తిడికి కచ్చితమైన నిదర్శనంగా గ్రామంలో చర్చనీయాంశమైంది. పొగాకు సాగుకు ప్రోత్సాహాలు ఇచ్చి, అనంతరం ధరల పతనంతో రైతులను నష్టాల బారిన పడేసిన విధానాలపై ప్రశ్నలు తిరుగుతున్నాయి. వ్యవసాయ విధానాల లోపాలు, మద్దతు లేకపోవడం వల్లే రైతు ఈ దుస్థితికి చేరుకున్నాడని గ్రామస్థులు వాపోతున్నారు.



# సమస్యల వలయంలో బస్టాండ్

## బస్టాండ్ సమస్య పై నిరసనకారులను చెదరగొట్టేందుకు భారీగా మోహరించిన పోలీసులు

## పెట్రోలుబంక్ పనులను చేపట్టేలా అధికారులు ఆదేశించారని తెలిపిన పోలీసు

**దమ్మపేట ,జూలై 18 మహా :** మండల కేంద్రంలో ప్రయాణీకులకు అవసరమైన బస్టాండ్ ప్రాంగణంలోకి మందలపల్లి నుండి ప్రతి బస్సు దమ్మపేటకు వచ్చి వెళ్ళాలని ,అదే క్రమంలో బస్టాండ్ లో తాజాగా నిర్మాణం చేపడుతున్న ప్రైవేట్ పెట్రోలు బంక్ ప్రయాణీకులకు ఆటంకంగా మారుతుందంటూ చేస్తున్న రిలే నిరాహారదీక్ష ను చెదరగొట్టేందుకు శుక్రవారం పోలీసులు భారీగా మోహరించారు. విషయం గమనించిన నిరసనకారులు గ్రామ పెద్దలకు ,గ్రామస్థులందరికి సోషల్ మీడియా వేదికగా సమాచారాన్ని అందించారు. ఎక్కువ సంఖ్యలో గ్రామస్థులు బస్టాండ్ ప్రాంగణానికి చేరుకొని బస్టాండ్ ను కాపాడుకోవాలని ,ప్రతి బస్సును దమ్మపేట వచ్చే విధంగా చేసే రిలే నిరాహార దీక్ష కు మద్దతు తెలపాలని కోరారు. అనుకున్న స్థాయిలో గ్రామస్థులందరూ స్పందించక పోవడంతో నిరసనకారులు కొద్దిసేపు నిరాశకు గురయ్యారు. ప్రజా సమస్యలపై , ముఖ్యంగా గ్రామానికి చెందిన మేజర్ సమస్య పై గ్రామ పెద్దలు స్పందించక పోవడం ఎంతో సిగ్గుపడాల్సిన విషయంగా నిరసనకారులు తమ ఆవేధన వ్యక్తం చేశారు. అప్పటికే కొందరు యువకులు పోలీసులతో సమస్యను వివరించే ప్రయత్నం చేశారు. ముఖ్యంగా ఆంధ్రా ప్రాంతానికి చెందిన పోలవరం ప్రాజెక్టు పూర్తిగా నిర్మాణం జరిగిన తర్వాత ,లేదా భారీగా వర్షాలు పడిన సందర్భంలో భద్రాచలం నుండి రాజమండ్రి వరకు బస్సులు తిరగడానికి వయా కుక్కునూరు రహదారి పూర్తిగా నీట మునిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా రాజమండ్రి నుండి భద్రాచలం వెళ్ళేందుకు సులువుగా ఉండే ,తక్కువ దూరం కలిగిన రహదారి మార్గం వయా దమ్మపేట మాత్రమే అని తెలిపారు. దమ్మపేట నుండి పాల్వంచ వరకు దాదాపు 60 కి.మీ.దూరంలో మద్యలో ఎక్కడా బస్టాండ్ లేదని ,ప్రస్తుతం ఉన్న దమ్మపేట బస్టాండ్ ను పునరభివృద్ది చేపట్టి ప్రయాణీకులకు ఉపయోగ పడేలా చూడాలని గ్రామస్థులందరూ పోలీసులకు మొరపెట్టుకున్నారు. సత్తుపల్లి డిపో పరిధిలో దాదాపుగా ఆరు బస్టాండ్ లు ఉండగా దమ్మపేట బస్టాండ్ నే ఎందుకు ఎంచుకున్నారనే విషయం గ్రామస్థులకు అర్థం కాని పరిస్థితి. మందలపల్లి బస్టాండు లో విశాలమైన స్థలం ఉంది. రాష్ట్ర రహదారిపై ఉంది. అక్కడ బస్టాండ్ నిర్మిస్తే భారీ వాహనాల తో పాటుగా అతిగా గిరాకి ఉండే అవకాశం లేకపోలేదు. అదీగాక మందలపల్లి హైవే పై ఒకే ఒక్క హెచ్ .పి. ఫిల్లింగ్ స్టేషన్ ఉంది. అదే దమ్మపేట లో నైతే రాత్రి సమయంలో భారీ వాహనాలు రాకపోకలు ఉండవు. అదీగాక ప్రస్తుతం నిర్మించాలనుకుంటున్న ఫిల్లింగ్ స్టేషన్ ఎదురుగా నే అదే కంపెనీకి చెందిన గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ ఉంది. అంతేగాక దమ్మపేట పట్టణం లోనే ఇప్పటికే మూడు ఫిల్లింగ్ స్టేషన్ లం ఉన్నాయి. అదనంగా మరొకటి నిర్మించాలని ఎ రు ప్రతిపాదించారనే విషయం భయటకు రావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### ఇప్పటికే అభివృద్ధి కి నోచుకోక...

దమ్మపేట మండల కేంద్రానికి ఇప్పటికే సరైన వసతులు లేక ,అభివృద్ధి కి నోచుకోక మరుగున పడింది. రికార్డుల పరంగా జూనియర్ కాలేజి ఉందే గాని , గ్రామ ప్రజలు ఏనాడు చూడలేదు. ఇక్కడ చదివే విద్యార్థులు ఎవరూ ఆ కాలేజిలో చదవడం లేదు. అంటే అది ఎక్కడ ఉందో తెలియదు. విద్యార్థుల కు ఉపయోగ పడే గ్రంథాలయం నిర్మాణం లేదు.గతంలో ఉన్నదానిని కొందరు నాయకులు కూలదోశారు. ఇప్పటికి గ్రంథాలయం లేదు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు. ఉన్న డ్రైనేజీలు ఆక్రమణలకు గురైతే అధికారులు తెల్లమొఖం వేసుకుని చోద్యం చూస్తున్నారే తప్ప డ్రైనేజీ లను బయటకు తీసేందుకు కృషి చేయడం లేదు. పబ్లిక్ టాయిలెట్స్ లేవు. వివిద కార్యక్రమాలకు మండల కేంద్రానికి వచ్చిన అనేక మంది మహిళలు ,ఇతరత్రా ప్రజలు మరుగుదొడ్లు లేక అనేక అవస్థలకు గురౌతున్నారు. పైగా ప్రభుత్వ భవనాలను అక్రమంగా ఆక్రమించుకుంటుంటే అధికారులు స్పందించకపోవడం సిగ్గు చేటంటూ గ్రామ ప్రజలు ఆగ్రహిస్తున్నారు. కనీసం బస్టాండ్ నైనా సక్రమంగా వినియోగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.




# ఖమ్మంలో కేటీఆర్ సంచలనం

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హిట్టయిన ఫ్లెక్సీ రాజకీయానికి వేదికగా ఖమ్మం మారింది. ఖమ్మం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పాల్గొన్న వేళ, సభా ప్రాంగణంలో ఒక ప్రత్యేక ఫ్లెక్సీ ఆసక్తికరంగా మారింది. "లోడింగ్ 3.0" అంటూ ముద్రించిన ఆ ఫ్లెక్సీలో తలపాగా కట్టిన కేటీఆర్ ఫొటో, పక్కనే "2028లో రప్పా రప్పా... కాంగ్రెస్ నాయకులకు వడ్డీతో సహా చెల్లిస్తాం" అనే వ్యంగ్య వ్యాఖ్య హాజరైనవారిని కాసేపు ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ఫ్లెక్సీకి సంబంధించి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ అవుతున్నాయి. సాధారణంగా నాయకుల ఫొటోలను మాత్రమే ప్రదర్శించే ఫ్లెక్సీలకు భిన్నంగా, ఈసారి కేటీఆర్‌ను హీరోలా చూపిస్తూ, తమలో ఎనర్జీ నింపేలా "లోడింగ్ 3.0" అని హైప్తో రూపొందించిన పోస్టర్ ద్వారా బీఆర్ఎస్ కార్యకర్తలు తమ ఆశలు, లక్ష్యాలను చాటారు. ఫ్లెక్సీలో తలపాగా కట్టిన కేటీఆర్ చిత్రాన్ని పెట్టి, దానికి రాజకీయ కసితో కూడిన వాఖ్యాన్ని జోడించడం రాజకీయ విశ్లేషకుల్లో ఆసక్తికర చర్చకు దారి తీసింది. "వడ్డీతో సహా చెల్లిస్తాం" అన్న మాట ద్వారా కాంగ్రెస్ నాయకులకు గట్టి హెచ్చరిక పంపించారని బీఆర్ఎస్ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఈ సందర్భంగా కేటీఆర్ కార్యకర్తలకు ఉత్సాహాన్నిచ్చేలా ప్రసంగించారు. "ఇప్పుడే ఎన్నికలు జరిపినా బీఆర్ఎస్ శతమానం భవతి, వంద సీట్లు గెలుస్తాం" అని ధీమాగా ప్రకటించారు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తే లేదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి ఖాతా తెరవకుండా మూసివేస్తామని జోస్యం చెప్పారు. అంతేకాదు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "అంబేద్కర్ గారు ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ఊహించగలిగారు కానీ, దుర్మార్గులు అధికారంలోకి వస్తారని ఆయన ఊహించలేకపోయారు" అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. "ప్రతి రంగాన్ని మోసం చేస్తోంది కాంగ్రెస్. రైతన్నను, విద్యార్థిని, ఉపాధ్యాయుడిని, ఔషధాన్ని, ఉద్యోగాన్ని – అన్నింటినీ మోసం చేస్తున్నది ఈ పార్టీ" అంటూ కేటీఆర్ ధ్వజమెత్తారు.

### సోషల్ మీడియాలో వైరల్

ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ అవుతున్నాయి. ముఖ్యంగా "3.0 లోడింగ్" ఫ్లెక్సీకి నెటిజన్ల నుంచి విశేష స్పందన లభిస్తోంది. "బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం" అనే నమ్మకంతో కార్యకర్తలు అంతులేని ఉత్సాహాన్ని చూపిస్తుండగా, ఈ ఫ్లెక్సీ ద్వారా ఆ భావోద్వేగానికి ప్రతిరూపంగా నిలిచింది.

### ఖమ్మం నుంచి ఎన్నికల సెగ మొదలైందా?

ఈ సమావేశం ద్వారా ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ తిరిగి పుంజుకోవాలని చూస్తోందన్న సంకేతాలు స్పష్టంగా వెలుగులోకి వస్తున్నాయి. స్థానిక నేతలు, కార్యకర్తల సమన్వయంతో శక్తిని ప్రదర్శించే ప్రయత్నం బీఆర్ఎస్ చేస్తోందని రాజకీయ వర్గాల అభిప్రాయం. అయితే ఈ వేడి రాజకీయ విమర్శలతో పాటు విభిన్నమైన ప్రచార యుద్ధానికి శ్రీకారం చుట్టినట్టు "లోడింగ్ 3.0" ఫ్లెక్సీ ప్రదర్శన చెబుతోంది.